క్లుప్తంగా

ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు



విశేషాలంకరణలో స్వామివారు

కార్వేటినగరం: మేజర్ పంచాయతీ కార్వేటిన గరం బొందువీధిలో ఉన్న కోదండరామ స్వామి ఆలయంలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి అర్చనలు, అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం స్వామివారికి స్నపన తిరుమంజనం జరిపారు. ఆలయ నిర్మాణ దాత కుటుంబ సభ్యులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ముత్తు మునస్వామిరెడ్డి, దేవేంద్రరెడ్డి, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీ 95 శాతం పూర్తి

పాలసముద్రం: మండలంలోని లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ బుధవారంతో 95 శాతం పూర్తి అయ్యిందని ఎంపీడీఓ ఆర్ శ్రీనివాసన్ తెలిపారు. మండలంలోని తొమ్మిది గ్రామ సచివాలయాల పరిధిలో 3,673 మంది పలు రకాల పింఛన్‌దారులు ఉన్నారని, 3,489 మందికి పింఛన్ అందజేశారన్నారు. శ్రీకావేరిరాజుపురం సచివాలయంలోని ఏట్టుకూరిపల్లెలో వలంటరీ దేవి పింఛన్ పంపిణీ చేశారు.

ముగిసిన కొల్లాగుంట జాతర



విశేషాలంకరణలో నడివీధి గంగమ్మ

కార్వేటినగరం: మండలంలోని కొల్లాగుంటలో జరుగుతున్న నడివీధి గంగమ్మ జాతర బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా మహిళలు పడవేటమ్మ ఆలయం వద్ద పొంగళ్లు పెట్టి, నైవేద్యం సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. అలాగే మంగళవారం రాత్రి కనక మేడాలమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. నడివీధి గంగమ్మను పురవీధుల్లో వైభవంగా ఊరేగించారు. భక్తులు వెయ్యికళ్ల దుత్తలు మోసి మొక్కులు తీర్చుకున్నారు. యువత వివిధ రకాల వేషాలతో చూపరులను ఆకట్టుకున్నారు.

ఇంట్లోకి దూసుకెళ్లిన టిప్పర్



ఇంట్లోకి దూసుకెళ్లిన లారీ

గంగాధరనెల్లూరు: ఓ టిప్పర్ లారీ ఇంట్లోకి దూసుకెళ్లడంతో ఇద్దరు గాయపడిన సంఘటన మండల పరిధిలో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. వివరాలిలా.. బంగారెడ్డిపల్లి పంచాయతీ గుట్టకిందపల్లి గ్రామానికి చెందిన నరసింహారెడ్డి రోడ్డు పక్కన పెంకుటిల్లులో నివాసం ఉంటున్నాడు. ముసలయ్యగారిపల్లి సమీపంలో బెంగళూరు–తచ్చూరు రోడ్డు పనులు జరుగుతున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా ముక్కళత్తూరు గుట్టలో నుంచి టిప్పర్లలో రోడ్డు పనుల నిమిత్తం మట్టిని రవాణా చేస్తున్నారు. ఈనేపథ్యంలో ఓ టిప్పర్‌లారీ అదుపుతప్పి ఇంట్లోకి దూసుకెళ్లడంతో కుటుంబ యజమాని నరసింహారెడ్డి, అతని కుమారుడికి గాయాలయ్యాయి. ఇంట్లోని వస్తువులు ధ్వంసమయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

పాలసముద్రం: చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పకుండా వేయించాలని పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు సుశీల, మురళి తెలిపారు. బుధవారం పాలసముద్రం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని వారు సందర్శించారు. అనంతరం చిన్నారులకు టీకాలు వేశారు.

'జగనన్నే మా భవిష్యత్'ను విజయవంతం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నింద్ర: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపీపీ దీప అన్నారు. బుధవారం మండలంలోని అగరం, అత్తూరు, నింద్ర సచివాలయాల పరిధిలోని నిర్వహించిన వలంటీర్లు, గ్రామసారథులు సచివాలయ కనీ్వనర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీఎం జగనన్న ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని సమష్టిగా కలిసి విజయవంతం చేద్దామన్నారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, వైస్ ఎంపీపీలు శుభ, దుర్గాదేవి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం కార్యదర్శి శ్యామ్‌లాల్, జిల్లా మహిళా కార్యదర్శి మేరీ, సింగిల్‌విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, మండల కన్వీనర్ వేణురాజు, సోషల్ మీడియా కన్వీనర్ వెంకటేష్, ఆర్‌బీకే చైర్మన్ వీరయ్య, ఎస్సీసెల్ అధ్యక్షుడు దామోదరం, రమేష్, దాముర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి బ్రహ్మరథం

- డిప్యూటీ సీఎం నారాయణస్వామి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

కార్వేటినగరం: సంక్షేమాలు అందించి, ఆదరిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి, ఆయన ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి అన్నారు. బుధవారం కార్వేటినగరం పెద్ద దళితవాడ, చిన్నదళితవాడ, పాతసంతవీధి, ముస్లింకాలనీల్లో సర్పంచ్ ధనంజయవర్మ, ఎంపీపీ లత, మండల కన్వీనర్ శేఖర్‌రాజు ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాలు అందుతున్నాయా? లేదా అని ఆరా తీశారు. అనంతరం కాలనీలో మురుగునీటి కాలువలు, సీసీ రోడ్లు, ఇళ్ల స్థలాలు, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని పలువురు మహిళలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ 400 మందికి పద్మసరస్సు వద్ద ఇళ్ల స్థలాలు సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు.

పేదలకు అండగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అండగా ఉంటున్నారని ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. బుధవారం కార్వేటినగరం పెద్ద దళితవాడలో ఆరుమండలాల నాయకులతో కలసి జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం..నువ్వే జగన్ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి నిరంతరం పాటు పడుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని 2024లో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించి సంక్షేమ క్యాలెండర్ ప్రకారం పథకాలను అమలు చేస్తున్న ఘనత జగనమోహన్‌రెడ్డి ఒక్కరికే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్న గెలుపే లక్ష్యంగా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు.

ముస్లింల అభ్యున్నతికి పెద్దపీట

ముస్లిం, మైనారిటీల అభ్యున్నతికి సీఎం జగన్ మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. బుధవారం కార్వేటినగరం మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ధనంజయరెడ్డి, మండల కన్వీనర్ శేఖర్‌రాజు, మాజీ కన్వీనర్ ధనంజయవర్మ, ముస్లిం మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి హమీద్‌ఖాన్, సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, ఉపసర్పంచ్ శాంతి, ఏఎంసీ వైస్ చైర్మన్ గోపి, శేషాద్రి, దొరబాబు, భీమయ్య, మునస్వామి, చందురాజు తదితరులు పాల్గొన్నారు.



జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మా నమ్మకం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి

థ్యాంక్యూ మేడమ్..

- కలుషిత నీటి సమస్యపై మంత్రి రోజాకు కరకంతాపురం వాసుల వినతి
- వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించిన మంత్రి
- నీటిపారుదల కాలువ శుభ్రం
- చెప్పిన వెంటనే సమస్య పరిష్కరించిన మంత్రికి గ్రామస్తుల కృతజ్ఞతలు



మంత్రి రోజాకు వినతిపత్రం అందిస్తున్న కరకంతాపురం యువకులు

నగరి : కరకంతాపురం గ్రామానికి ఉత్తర దిక్కుగా ఉన్న డైయింగ్, వాషింగ్ యూనిట్ల వారు నీటిపారుదల కాలువల్లో నీటిని విడిచి పెడుతున్నారని, దీంతో నీరు కలుషితమవుతోందని తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ మంత్రి ఆర్కేరోజాకు పలువురు వినతిప్రతం సమర్పించారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన మంత్రి వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో యంత్రాంగం వేగంగా కదిలింది. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే నివారణ చర్యలు చేపట్టారు. కాలువల్లో రసాయననీరు, వాషింగ్ నీరు వదిలితే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీచేశారు. గ్రామంలోని నీటిపారుదల కాలువల్లో కలుషిత నీరు కలవకుండా అడ్డుకట్ట వేశారు. గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి ఆదేశానుసారం నీటిపారుదల కాలువల్లో ఉన్న కలుషితాల పూడికను ఉదయం నుంచి సాయంత్రం వరకు జేసీబీల ద్వారా తొలగించి కాలువను శుభ్రపరిచారు. దీంతో సమస్య చెప్పిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేసిన మంత్రి రోజాకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చినపాప, మురుగయ్య, కోఆప్షన్ సభ్యులు ఎల్లప్పరెడ్డి, స్థానిక నాయకులు వెంకటరెడ్డి, బాబు, దొరవేలు, గోవిందరెడ్డి, రవిరెడ్డి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పౌర్ణమి పూజలు



అలంకరణలో స్వాములు

నింద్ర: మండలలంలోని కేఆర్ పాళెం గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో బుధవారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి హోమం, పూర్ణాహుతి, కుంకుమార్చన, తదితర అభిషేక పూజలు చేపట్టారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

నగరి : పట్టణ పరిధిలోని బైపాస్ కూడలి సమీపంగల అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్పస్వామి జన్మనక్షత్రమైన ఉత్తరా నక్షత్ర పూజలు వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప పాటల భజనలు, అర్చన మంత్రాలను అధిక సంఖ్యలో అయ్యప్ప భక్తులు ఉచ్చరిస్తూ భజనలు చేయడంతో ఆలయ ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు. భక్తులు సోము, శ్రీదేవి అన్నదాన ఉభయదారులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో గురుస్వామి మురళి, భక్తులు కన్నప్ప, మునస్వామి, రమేష్ బాబు, దుర్గాప్రకాష్ స్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణోత్సవం



ప్రత్యేక అలంకరణలో కామాక్షి సమేత కరకంటేశ్వర స్వామి

నగరి : పట్టణ పరిధిలోని కరకంటేశ్వర స్వామి ఆలయంలో కల్యాణోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం హోమపూజలు నిర్వహించి మూలవర్లకు, ఉత్సవర్లకు అభిషేక, అర్చనలు చేశారు. పౌర్ణమి తిథి, ఉత్తరానక్షత్రం, అమృతయోగంతో కూడిన తులాలగ్నం నందు కామాక్షాంబ కరకంటేశ్వర స్వామివారికి పంగుణోత్తర తిరుకల్యాణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం ఆలయంలో భక్తులకు కల్యాణోత్సవ విందు ఏర్పాటు చేశారు. నగరి శివాలయ కమిటీ వారు, ఎం.కస్తూరి కృష్ణారెడ్డి, ఏఎం రాధాకృష్ణ, శివాలయ అయ్యప్ప భక్తబృంద సంక్షేమ సేవా సంఘం వారు ఉభయదారులుగా వ్యవహరించారు. రాత్రి స్వామి, అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులు ఇచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవ ఉభయదారులకు నిర్వాహకులు ఆలయ మర్యాదలు చేసి ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సుబ్రమణ్యం, అర్చకులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జల్లికట్టు నిర్వహిస్తే చర్యలు

వెదురుకుప్పం: జల్లికట్టు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ లోకేష్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జల్లికట్టు ఒక వ్యసనంగా మారిందని, గ్రామాల్లో ఎద్ల పందేలను నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అలాగే గ్రామాల్లో ఎక్కడైనా కోడి పందేలు, జూదం ఆడితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారాన్ని వెంటనే తమకు అందించాలన్నారు. రోడ్లపై అల్లర్లు సృష్టించి ప్రజలకు ఇబ్బందులు కలిగించకూడదని సూచించారు. అంతకు ముందు వైఎస్సార్ సీపీ యువజన విభాగం మండల అధ్యక్షుడు నరేష్ రెడ్డి, వాణిజ్య విభాగం మండల అధ్యక్షుడు రవికుమార్‌రెడ్డి, హేమశేఖర్‌రెడ్డి ఎస్‌ఐని కలిసి దుశ్శాలువతో సత్కరించారు.

నవరత్నాల ప్రదాత సీఎం జగనన్న



ఏఎం పురంలో ప్రచార సామగ్రిని పంపిణీ చేస్తున్న దృశ్యం

వడమాలపేట: నవరత్నాల పథకాల ద్వారా పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అందిస్తూ వారికి స్ఫూర్తి ప్రదాతగా జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలుస్తున్నారని మండల జేసీఎస్ కన్వీనర్ సురేష్‌కుమార్ అన్నారు. బుధవారం వడమాలపేట మండలం ఎస్వీపురం, ఏఎం పురం, ఎస్‌బీఆర్ పురం సచివాలయ పరిధిలోని వలంటీర్లు, గృహసారథులకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంపై అవగాహన సదస్సు, సామగ్రిని పంపణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గృహసారథి కూడా ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఎల్లో మీడియా తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత సోషల్ మీడియాపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు రవి, బాబు, సుదర్శన్‌రాజు, రమేష్, వెంకటరెడ్డి, ఉమాపతి, మునిబాబు, రమణ,మధు, సుబ్రమణ్యంరాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందికి దుస్తుల పంపిణీ



మున్సిపల్ కమిషనర్‌ను పూలమాలలతో సన్మానిస్తున్న సిబ్బంది

నగరి : మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి జన్మదిన వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, మున్సిపల్ సిబ్బంది సిద్ధం చేసిన పుట్టినరోజు కేక్‌ను మున్సిపల్ కమిషనర్ కట్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తన సొంత ఖర్చులతో మున్సిపల్ కార్యాలయంలోని సిబ్బంది 63 మందికి దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సీకె దయానిధి, కె.ఇంద్రయ్య, మోహన్ రాజ్, మేనేజర్ శేఖర్, డీఈ పి.నరేష్ బాబు, ఏఈలు కె.రమేష్, ఎం.నవీన్, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ ఎం.నీరజాక్షి, సీనియర్ అసిస్టెంట్ ఎం.చంద్రకాంత్, మున్సిపల్ ఆర్‌ఐ టి.శ్రీనివాసులు బాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేత్రవైద్య శిబిరానికి అనూహ్య స్పందన

- 3 రోజుల్లో 860 మందికి చికిత్స
- 180 మంది కంటిపొర ఆపరేషన్‌కు ఎంపిక



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న మంత్రి రోజా సోదరులు

నగరి: శంకరనేత్రాలయ, మంత్రి ఆర్కేరోజా చారిటబుల్ ట్రస్టు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్యశిబిరానికి అనూహ్య స్పందన లభిస్తోంది. మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహిస్తున్న ఈ క్యాంప్‌లో మూడు రోజుల పాటు 860 మందికి వైద్యసిబ్బంది కంటి పరీక్షలు చేశారు. వీరిలో కంటిపొర కారణంగా చూపు మందగించిన 180 మందిని మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ద్వారా మైక్రో స్కోపిక్ స్మాల్ ఇన్‌సిషన్ అనే కొత్త పద్ధతిలో ఆపరేషన్ చేయడానికి ఎంపిక చేశారు. వీరిలో 65 మందికి గురువారం ఆపరేషన్ చేయనున్నట్లు శంకర నేత్రాలయ ప్రతినిధి అరుల్‌కుమార్ తెలిపారు. బుధవారం మంత్రి సోదరుడు రాంప్రసాద్ రెడ్డి వైద్యశిబిరాన్ని పర్యవేక్షించారు. చికిత్స నిమిత్తం కార్యాలయం వద్ద వేచి ఉన్న వారికి భోజన సౌకర్యం కల్పించారు.



కంటి పరీక్షకు హాజరైన జనం

రైతుకు వెన్నుదన్నుగా ఆర్బీకేలు



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి ఆర్‌కే రోజా

- మంత్రి ఆర్‌కే రోజా

నగరి : రైతు భరోసా కేంద్రాలు రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడాశాఖ మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. బుధవారం మండలంలోని ఎం.కొత్తూరు గ్రామంలో రూ.21.8 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఏర్పాటు చేసిన సేంద్రియ పంటల ప్రదర్శనను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ మెలకువలు, యంత్రాలు అందుబాటులో లభ్యమవడం హర్షణీయమన్నారు. నీతి ఆయోగ్ సభ్యులు కూడా ఆర్బీకే వ్యవస్థను ప్రశంసించారని ఆమె గుర్తు చేశారు. చాలా రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు ఆర్బీకే విధానాన్ని అమలు చేయడానికి ఆసక్తి చూపుతూ అధ్యయనం చేస్తున్నాయని తెలిపారు. ఆసియా–పసిఫిక్ రీజియన్ సమ్మిట్‌లో, కేంద్రం ఇతర రాష్ట్రాలకు ఆర్బీకే వ్యవస్థను సిఫార్సు చేసిందన్నారు. సీఎం జగనన్న నేతృత్వంలో రైతు సంక్షేమ ప్రభుత్వం నడుస్తోందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో మంత్రి సోదరుడు రామ్‌ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీలు కన్నియప్ప, వెంకటలక్ష్మి, ఆర్బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తిరుమలరెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శేషగిరి రావు, ఏఓ రాఘవేంద్రయాదవ్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ



మంత్రి రోజాకు కృతజ్ఞతలు తెలుపుతున్న గర్భిణులు

నగరి : ప్రభుత్వ ఆస్పత్రికి వైద్య పరీక్షల నిమిత్తం వచ్చే గర్భిణులకు ప్రతి బుధవారం రోజా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా పౌష్టికాహారం అందించే ప్రక్రియ నిరవధికంగా కొనసాగుతోంది. గర్భిణులు వైద్యపరీక్షల కోసం వచ్చినప్పుడు ఆస్పత్రిలో వేచి ఉండాల్సి వస్తుంది. దీంతో వారు భోజనానికి ఎలాంటి ఇబ్బందులు పడకూడదని ఉచిత భోజనం అందించే మహత్తర కార్యక్రమాన్ని మంత్రి ఆర్కేరోజా నిరంతరంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చిన గర్భిణులు, వారితో పాటు వచ్చిన వారికి కూడా ఉచితంగా వెజిటబుల్ రైస్, గుడ్డు, పుదీన చట్నీ, చిక్కీ, అరటిపండు, రైతాతో కూడిన పౌష్టికాహారం అందించారు. మెడికల్ సూపరింటెండెంట్ బాలకృష్ణనాయక్, ఆర్ఎంఓ గోపాల్, నర్సింగ్ సూపరింటెండెంట్ రాజారత్నమ్మ గర్భిణులకు భోజనం పంపిణీ చేశారు. పౌష్టికాహారం అందుకున్న గర్భిణులు అన్నదాత సుఖీభవ అంటూ మంత్రిని దీవించారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

పుత్తూరు రూరల్: స్థానిక వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో బుధవారం పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణులకు «రోజా చారిటబుల్ ట్రస్ట్‌» ద్వారా ఉచితంగా పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఆస్పత్రిలో వేచి ఉండే సమయంలో గర్భిణులు భోజనానికి ఇబ్బందులు పడకూడదని పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమాన్ని నిరంతరాయంగా అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చిన గర్భిణులకు, వారి సహాయకులకు యథావిధిగా వెజిటబుల్ పలావు, వైట్ రైస్, గుడ్డు, కరీస్, పచ్చడి, సాంబారు, రసం, పెరుగు అన్నం, చిక్కీ, అరటిపండును అందించారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారి శంకర్‌నరేన్, హాస్పిటల్ డెవలప్‌మెంట్ మెంబర్స్ నారాయణస్వామి, పుష్ప, సిబ్బంది పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళి



జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న నగరి మున్సిపల్ సిబ్బంది



వడమాలపేట: అంబేడ్కర్ విగ్రహం ..

నగరి : మన దేశ తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది ఆయనకు నివాళులు అర్పించారు. బుధవారం బాబుజగ్జీవన్‌రామ్ చిత్రపటాన్ని కార్యాలయం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలామేఘం, కమిషనర్ కె.వెంకట్రామి రెడ్డి, కౌన్సిలర్లు సికె.దయానిధి, ఇంద్రయ్య, మోహన్ రాజ్, మేనేజర్ శేఖర్, డీఈ పి.నరేష్ బాబు, ఏఈలు కె.రమేష్, ఎం.నవీన్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఎం.నీరాజక్షి, ఆర్ఐ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వడమాలపేటలో..

వడమాలపేట : డాక్టర్ జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా వడమాలపేటలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగడానికి రిజర్వేషన్లు అమలు చేసిన వ్యక్తి అని తెలిపారు. దళితుల అభ్యున్నతికి అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు డేవిడ్, సంఘం సభ్యులు మునిబాబు, నాగరాజు, వెంకటేష్, మస్తాన్, వెంకటస్వామి, ఉమాపతి, దాము, వైఎస్సార్‌సీపీ నాయకులు సురేష్ రాజు, ఉమాపతి.నందయ్య పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గొల్లగంగమ్మ కొలుపు



అమ్మవారి గెరిగ ఊరేగింపులో పాల్గొన్న భక్తులు



అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

పాలసముద్రం : మండలంలోని ఆముదాల పంచాయతీ గొల్లకండ్రిగలో ఉన్న మూర్తెమ్మ అనే గొల్లగంగమ్మకు బుధవారం కొలుపు మహోత్సవం కోలాహలంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి వివిధ అభిషేకాలు చేశారు. 11 గంటలకు అమ్మవారి ఆలయ ఆవరణలో రంగవల్లులు తీర్చిదిద్దారు. ముగ్గులపై సంతానం లేని మహిళలు ఊయల కట్టి, కర్పూరం వెలిగించి సంతానం కోసం మొక్కుకున్నారు. మధ్యాహ్నం గ్రామంలోని మహిళలు పంబవాయిద్యాల నడుమ పొంగళ్లను ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి తీసుకెళ్లి, ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు పెట్టి, నైవేద్యం సమర్పించారు. సాయంత్రం ఆలయ ధర్మకర్త బి నాగరాజ్, కొలుపు ఉభయకర్తలు బెంగళూరు నుంచి తీసుకొచ్చిన సుగంధ భరిత పుష్పాలు, పూజా సామగ్రిని ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. అర్చకులు అమ్మవారికి విశేషాలంకరణ చేసి, భక్తులకు దర్శనం కల్పించారు.

సారా తయారీ స్థావరాలపై దాడులు

- ఐదుగురు అరెస్ట్
- 1200 లీటర్ల సారా ఊట ధ్వంసం



ఊటను చూపుతున్న డీటీఎఫ్, ఇంటెలిజెన్స్ బృందం

నగరి: చిత్తూరు డీఎస్‌ఈఓ ఆదేశాల మేరకు చిత్తూరు డీటీఎఫ్, ఇంటెలిజెన్స్ బృందం వారు సంయుక్తంగా నగరి మండలంలోని అడవికొత్తూరు గ్రామంలోని అడవికొత్తూరు కాలనీ, గుండేపల్లి, గొల్లకండ్రిగ, రాజుగుంట, కొండగుట్టల్లో బుధవారం విస్తృత తనిఖీలు చేశారు. రాజుగుంట నుంచి అడవికొత్తూరు మార్గంలో 3 కిలోమీటర్ల పరిధిలో 400 లీటర్ల సారా ఊటను గుర్తించారు. అడవికొత్తూరు నుంచి 1.5 కిలోమీటర్ల దూరంలో కొండగుట్టల మధ్య 800 లీటర్ల సారా ఊటను గుర్తించారు. సారా ఊటలను ధ్వంసం చేసి సారా తయారీదారులైన అడవికొత్తూరు కాలనీకి చెందిన బి.ఆనందన్, గుండేపల్లికి చెందిన కె.మునస్వామి, పి.విజయ్, గొల్లకండ్రిగకు చెందిన ఇ.లక్ష్మీపతి, అడవికొత్తూరుకు చెందిన టి.ఆనందరాజ్‌లను అదుపులోకి తీసుకుని నగరి ఎస్‌ఈబీ స్టేషన్‌కు తరలించారు. దాడిలో సీఐలు ఎ.మాధవస్వామి, రఘు, ఎస్‌ఐలు మస్తాన్‌వలి, పృథ్వీ, ఆర్ఎస్ఐ ప్రసాద్, సిబ్బంది శ్రీనాథ రెడ్డి, నాగరాజ, దశరథ, గౌతమ్ పాల్గొన్నారు.